# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | DECEMBER 2023 | NO. 01


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**

**యెషయా 9 : 1-6**

1. అయినను వేదనపొందిన దేశముమీద మబ్బు నిలువలేదు పూర్వకాలమున ఆయన జెబూలూను దేశమును నఫ్తాలి దేశమును అవమానపరచెను అంత్యకాలమున ఆయన సముద్రప్రాంతమును, అనగా యొర్దాను అద్దరిని అన్యజనుల గలిలయ ప్రదేశమును మహిమగలదానిగా చేయు-చున్నాడు.
2. చీకటిలో నడుచు జనులు గొప్ప వెలుగును చూచుచున్నారు మరణచ్ఛాయగల దేశ నివా-సులమీద వెలుగు ప్రకాశించును.
3. నీవు జనమును విస్తరింపజేయుచున్నావు వారి సంతోషమును వృద్ధిపరచుచున్నావు కోతకాల-మున మనుష్యులు సంతోషించునట్లు దోపుడు-సొమ్ము పంచుకొనువారు సంతోషించు-నట్లు వారు నీ సన్నిధిని సంతోషించుచున్నారు.
4. మిద్యాను దినమున జరిగినట్లు వాని బరువు కాడిని నీవు విరిచియున్నావు వాని మెడను కట్టు కఱ్ఱను వాని తోలువాని కొరడాలను విరిచి-యున్నావు.
5. యుద్ధపుసందడిచేయు యోధులందరి జోళ్లను రక్తములో పొరలింపబడిన వస్త్రములును అగ్నిలో వేయబడి దహింపబడును.
6. ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్య-కరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.

# యువరాజు బహుమతి!

## THE GIFT OF THE PRINCE!

### రెవరెండ్ ఏంజెలిన్ సెల్వకుమారి



నా చిన్నప్పటినుండి, క్రిస్టమస్ నా హృదయములో ఒక ప్రత్యేకమైన స్థానమును ఎల్లప్పుడు కలిగియుండినది. అది వివరించలేని సంతోషమును తీసుకొనివస్తుంది. నేను యౌవనస్థురాలిగా, నూతన వస్త్రములను లేక బహుమానములను కొనుక్కొనుటకు లేక గృహమును రంగురంగుల కాగితములతో అలంకరించుటకు లేక వెలుగులతో అలంకరించుటకు చాలినంత ధనము లేకుండ ఉండినది. మేము ఒక పడకగది కలిగిన చిన్న గృహములో పరిమితితో కూడిన ఆహారము కలిగి నివాసము చేయుచుంటిమి. అయితే నా తలిదండ్రులు మా బాల్యమును ఎంతో చక్కగా మరియు అర్థవంతముగా కలిగియుండుటకు ఎల్లప్పుడు మార్గములను కనుగొన్నారు. వారి ప్రయాసములకు నేను మరియు నా సహోదరుడు ఎప్పటికి కృతజ్ఞులమైయుండాలి. అది ఆశ్చర్యమును కలిగించు సమయము! అవ్వ తాతలను దర్శించటము, పెద్ద నాన్న మరియు చిన్న నాన్న కుటుంబములను కలవడము, తెల్లవారుజామునే నిద్ర కన్నులతో సంఘముగా కూడుకోవడానికి వెళ్ళటము, కుటుంబమంతయు కలసి చక్కని ఆహారమును భుజించుటకు ఎంతగానో ఎదురుచూడటము, ఆటలు ఆడుకోవడము, సందర్భానుసారముగా తోబుట్టువుల మధ్య గొడవ- ఈ విధముగా ఇవన్నియు ఆ దినములను ఎంతో చక్కని దినాలను చేశాయి.

ప్రస్తుతము కూడ, ప్రతి సంవత్సరము, దీపముల సువాసన, కుకీల యొక్క సువాసన, ట్వింక్లింగ్ అలంకార దీపములు, మరియు చల్లని గాలి, హృదయాన్ని కదలించే క్యారెల్స్, గొప్ప జ్ఞాపకములను జ్ఞాపకమునకు తీసుకొనివస్తాయి.


తరువాయి భాగము 3వ పేజిలో





ప్రతిధ్వనించు పిలుపు

**క్రిష్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు


ప్రతి దినము- From 2.00 A.M.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*

REACHING NATIONS





**నా ప్రాణము నిన్ను అంటి వెంబడించుచున్నది నీ కుడిచేయి నన్ను ఆదుకొనుచున్నది. - కీర్తన 63 : 8.**

### మా మిషన్ విధానము

**ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబడ్డులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.**

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Sis. L. Mariya Anjalin, M.A., M.Sc., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858

E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

YOUTUBE CHANNEL
Echo of His Call

ప్రభువునందు ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా!

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క సాటిలేని నామములో మేము మీకు శుభములు తెలియుజేయుచున్నాము. మేము మీకు హ్యాపీ క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేయుచున్నాము.

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికలు మరియు యూట్యూబ్ పరిచర్యలు

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక చదువరుల నుండి మరియు మా యూట్యూబ్ ప్రేక్షకులనుండి మంచి స్పందనను పొందుకొనినందుకు మన ప్రభువైన దేవునికి మేము కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. ప్రతిరోజు తెల్లవారుజామున 2 గంటలనుండి ఇంగ్లీషు, హిందీ, తమిళము మరియు తెలుగు భాషలలో మా యూట్యూబ్ ద్వారా ప్రచారము చేయబడుచున్న 5 నిమిషముల వర్తమానమును చూచుటకు మేము మిమ్ములను ప్రోత్సహించుచున్నాము. దయచేసి మా మొబైల్ నంబర్‌ను 91- 98410 71858 మీ మొబైల్‌నందు ఈ ఉద్దేశము కొరకే సేవ్ చేసుకొనుము. మేము మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్‌ను సబ్‌స్రైబ్ చేసుకొనుమని మనవి చేయుచున్నాము. అదనముగా, దయచేసి మా ఇతర మొబైల్ నంబర్‌ను సేవ్ చేసుకొనుము. ఈ నంబర్‌తో ప్రత్యక్షముగా నన్ను సంప్రదించవచ్చును. నా నంబర్ 91-98412 71858. ఈ సేవలు సంపూర్ణముగా ఉచితము.

## యౌవనుల మరియు పిల్లల గ్లోబల్ విజన్ కేర్

ప్రపంచమంతట ఉన్న పిల్లలు, యౌవన బాల బాలికల క్షేమము కొరకు ఒక నిమిషము ప్రార్థించుటకు యౌవనుల మరియు పిల్లల కొరకు గ్లోబల్ విజన్ కేర్ అని పిలుపవబడిన ఉద్యమ-మును మేము ప్రారంభము చేశాము. ఈ పరిచర్యలో ప్రపంచమంతట నుండి అనేకమంది స్నేహితులు వారి పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రతి రాత్రి 10 గంటలకు అనగా వారి నివసించుచున్న దేశ కాలమాన ప్రకారము ఈ విధముగా ప్రార్థించుటకు ప్రోత్సహించబడ్డారు. ప్రియ ప్రభువా, ప్రపంచమంతట ఉన్న యౌవన బాల మరియు బాలికలను మరియు పిల్లలను మీరు జ్ఞాపకము చేసుకొనుమని ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో ప్రార్థించుచున్నాము- ఆమేన్.



*Youth and Kids with Lord Jesus Christ!*

ఈ ప్రార్థన ఫలితముగా, అనేకమంది యౌవనులు మరియు పిల్లలు మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు కొరకు సాక్ష్యులుగా పుట్టుకొచ్చారు. సమస్త మహిమ మరియు ఘనత మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తుకే చెందును గాక. ఆమేన్.

మీ పిల్లల పేర్లను మాకు పంపించినట్లయితే, మేము వారిని మా ప్రార్థనలలో జ్ఞాపకము చేసుకొంటాము. దయచేసి ఈ ఉద్దేశముకొరకు మీ ధనమును పంపించడము నిలిపివేయండి.

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

మా పరిచర్యలో ముందు వరుసలో ఉండి సమర్పణతో సేవచేయుచున్న మా తోటి అనేక సేవకులు అనేక రకములైన వ్యాధులతో పెనుగులాడుచున్నారు మరియు ప్రాముఖ్యమైన నష్టములను అనుభవించారు. మా దేవుని సేవకులందరి కుటుంబ పరిస్థితులు, కాపుదల మరియు క్షేమము కొరకు మీ ప్రార్థనలను మేము కోరుకొను-చున్నాము.

ఈ సంవత్సరమునకుగాను మా నూతన సంవత్సర కార్యక్రమము డిశంబర్ 31 రాత్రి 10 గంటలనుండి మా యుట్యూబ్ ఛానెల్‌నందు ప్రసారమవుతుంది. మీ సౌకర్యానుసారముగా మీరు దానిని చూడాలని మేము కోరుకొనుచున్నాము. మీ స్థానిక సంఘ సహవాసమును విడిచిపెట్టవద్దు. మీరు సంఘముగా కూడుకోవడము అనేది చాలా ప్రాముఖ్యము.

నూతన సంవత్సర ఆశీర్వాదములకొరకు ప్రత్యేక ప్రార్థన కార్యక్రమములను 2024 జనవరి 2వ తేదినుండి 7, 2024వ తేది వరకు ప్రతిరోజు ఉదయము 6 గంటలకు నిర్వహించబడును.

మేము మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను పోస్టల్ మెయిల్ ద్వార పంపుచున్నాము. ఏది ఏమైనా, ప్రతి ఒక్కరు దానిని స్వీకరించకపోవచ్చునని మేము ఎరుగుదుము. మా నవీకరణలన్నియు మీరు పొందుకొనడానికి, దయచేసి మీ వాట్సాప్ నంబర్‌ను మరియు ఈ మెయిల్ చిరునామాను మాతో పంచుకొనుము. మేము వాటిని భద్రముగా ఉంచుదుము.

మేము డిశంబర్ మాసమునకై అనేక కార్యక్రమములను ఏర్పాటుచేశాము మరియు అవి ఎటువంటి ఆటంకములు లేకుండ విజయవంతముగా నెరవేర్చబడుటకొరకై మీరు ప్రార్థనలు చేయాలని మేము కోరుకొనుచున్నాము.

మీకందరికి మెర్రి క్రిస్టమస్ మరియు నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలియజేయుచున్నాము!

క్రీస్తుయేసునందు మీ సేవకులు
**పాస్టర్. యస్. శ్యామ్ పెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము...

ఏది ఏమైనా, కొంతమందికి, క్రిస్టమస్ వేరే అనుభూతిని ఇచ్చియుండవచ్చును. మనతో ఎంత-మాత్రము లేని మన ప్రియుల జ్ఞాపకాలు జ్ఞాపకము రావడము ద్వార అది మనకు ఒత్తిడిని తీసుకొనివచ్చేదిగా కూడ ఉండవచ్చును. ఇతరులు ఆరోగ్య సమస్యలతో లేక ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందిపడుచు ఉండవచ్చును. కొంతమందికి క్రిస్టమస్ రచ్చ మరియు సందడి అధికముగా కనిపించవచ్చును, ఒంటరితనము, బాధ లేక నిరాశ అనే భావములకు నడిపించును. ఈ కాలమున ప్రాణహత్యల (సూసైడ్) శాతము కూడ ఎక్కువగా ఉంటుందని చెప్పబడినది.

అదనముగా, డిశంబర్ 25వ తేదిని క్రిస్టమస్‌గా సెలబ్రేట్ చేసుకోవాలా మరియు అది నిజముగా యేసుక్రీస్తు జన్మించిన దినమా అనే తర్కము జరుగుచున్నది. నాకైతే, యేసుక్రీస్తు ఈ లోకములో జన్మించాడు అనే సత్యము కన్న ఒక ప్రత్యేకమైన తేది ప్రాముఖ్యము కాదు. యేసు ఈ లోకములో జన్మించాడు అనునది ఎవరు కాదనలేని సత్యము. దేవుని కుమారుడు మనుష్యకుమారుడు అయిన దినము, ఇది నిజమునకు ప్రాముఖ్యమైన విషయము.

కాబట్టి, నేను పొందుకొనిన గొప్ప బహుమతిని- (యేసు జననము) లోకమునకు ప్రకటించుటకుగాను నేను ఈ అవకాశమును సద్విని-యోగము చేసుకొందును. నా జీవిత పరిస్థితులు ఏ విధముగా ఉన్నప్పటికి ఈ సంఘటనను నేను నా కుటుంబము మరియు స్నేహితులతో సంతోషముగా జరుపుకొనుటకు ఇష్టపడుదును. కుటుంబములు లేనివారిని లేక కష్ట సమయాల ద్వార వెళ్ళుచున్న వారిని కలుపుకోవడానికి నేను ఎంతగానో ప్రయాసపడతాను. ఇది ప్రేమ, శ్రద్ధ మరియు నేను కలిగియున్నవాటిని ఇతరులతో పంచుకొను సమయము.

క్రిస్టమస్‌లో ఎల్లప్పుడు కనిపించే సంఘటన ఏమిటనగా ఇచ్చుకోవడము మరియు పుచ్చుకోవడము. మన పిల్లలకు మనము నూతన వస్త్రములను కొనుక్కుంటాము మరియు మన ప్రియులకు మనము వారిని ప్రేమిస్తున్నామని చూపించుటకు ఏదో ఒక ప్రత్యేకమైనదానిని కొనుక్కుంటాము మరియు వారి పట్ల మన శ్రద్ధను చూపుటకు మనము కలిగియున్న వాటిని వారితో పంచుకుంటాము. పాశ్చాత్య దేశాలలో, ప్రజలు ఆగష్టు నెలనుండే క్రిస్టమస్ బహుమతులు కొనుక్కోవ-డానికి ప్రారంభము చేస్తారు. అనేక దేశాలలో బహుమతులు ఇచ్చుట అనేది అతి ప్రాముఖ్యమైన క్రైస్తవ సాంప్రదాయముగా ఉన్నది కొన్ని సమయాలలో దీనివలన దేవుడు మనకిచ్చిన అతి ప్రాముఖ్యమైన బహుమాన-మును కూడ మరచిపోతాము- యేసు జననము.

**యేసు జననము మనకు ఐదు ప్రాముఖ్యమైన బహుమతులను అందిస్తుంది.**

## 1. నెరవేర్చబడిన వాగ్దాన బహుమతి!

మన దేవుడు వాగ్దానమును నెరవేర్చువాడని యేసుక్రీస్తు జననము మనకు జ్ఞాపకము చేస్తుంది. ఆయన ఏమి చెప్పునో దానిని చేయును. ఆయన అబద్ధమాడుటకు లేక తన మనస్సును మార్చుకొనుటకు నరమాత్రుడు కాడు. అది సమయమును తీసుకొన-వచ్చును కొన్నిసార్లు కొన్ని తరములు పట్టవచ్చును-అయితే ఆయన వాగ్దానము ఎల్లప్పుడు నిలుచును.


*For unto us a Child is born!*

బైబిల్ సెలవిచ్చునదేమనగా, ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు మత్తయి 24 : 35 ఏది ఏమైనా, కొన్ని వారాలు, నెలలు లేక సంవత్సరముల తరువాత మనము ఎంతో సులభముగా విడిచిపెట్టేస్తాము. దేవుడు ఏమైనా చెబితే దానిని ఆయన చేస్తాడని మనము జ్ఞాపకము ఉంచుకోవాలి. అది మన జీవిత కాలములో నెరవేరవచ్చును లేక మన పిల్లల కాలమున నెరవేరవచ్చును. యూదా ప్రజలకు మెస్సీయాను వాగ్దానము చేసాడు మరియు ఆయన దానిని నెరవేర్చాడు!

యేసుక్రీస్తు జననముతో సంబంధము ఉన్న 44 పాత నిబంధన వాగ్దానములు నెరవేరాయని బైబిల్ పండితులు తెలియజేశారు. ఉదాహరణకు, ఆదికాండము 3:15 నందు మెస్సీయ స్త్రీయందు జన్మిస్తాడని ప్రవచించబడినది, ఇది మత్తయి సువార్త 1 : 20 నందు నెరవేర్చబడినట్లుగా చూడగలము. ఆయన జనన స్థలము మరొక నెరవేర్చబడిన వాగ్దానము (మీకా 5 : 2 మత్తయి 2 : 1).

నేను ఒక జాబితాగా చెప్పుకొంటు ముందుకు వెళ్లగలను ఏలయనగా నెరవేర్చబడిన అనేక వాగ్దానములు కలవు, అయితే గ్రహించవలసిన ప్రాముఖ్యమైన విషయము ఏమనగా ఈ వాగ్దానములు నెరవేర్చబడటానికి దేవుని ప్రజలు సంవత్సరాలు వేచియుండవలసియుండెను.

ప్రియమైన దేవుని పిల్లలారా, దేవుడు మీకు దేనినైనా వాగ్దానము చేశాడంటే, విశ్వాసముతో నిరంతరము ప్రార్థించుము. విడిచిపెట్టవద్దు. మీరు వర్షము లేక గాలిని చూడకపోవచ్చును, అయితే మీ కందకములు నీటితో నింపబడతాయి. యేసు అవును అని చెప్పినప్పుడు ఎవరు కాదు అని చెప్పలేరు! ఆయన వాగ్దానమును నెరవేర్చువాడు! మీ విశ్వాసమందు నిలిచియుండుడి, దానియందు నిలిచియుండుటకు ఆధారము ఏమియు లేనప్పటికి దానియందే స్థిరముగా నిలిచియుండుము. దేవుడు ఏమి చెప్పాడో దానిని ఆయన నెరవేర్చును.

క్రిస్టమస్ అనునది మనము ఇంకా దానిని చూడకమునుపే, దేవుడు మన పట్ల పనిచేయుచున్నాడని మనకు జ్ఞాపకమునకు తీసుకొనివచ్చు సమయము. ఆయన సమయము కొరకు వేచియుండుము! ఆయన సమయము సంపూర్ణము! సమస్తము సాధ్యమే. ఎలీసబెతు, మరియ, షిమ్యోను మరియు అన్న అను వారివలె మిమ్ములను మీరే సమర్పించుకొని నిరంతరము వేచియుండుము. వారందరు వేచి దేవుని వాగ్దానము యొక్క నెరవేర్పును చూశారు.

## 2. సమాధాన అధిపతి!

దేవుని నుండి వచ్చు మరొక అతి ప్రాముఖ్యమైన బహుమతి ఏమనగా ఆయన మనకు అనుగ్రహించు బహుమానము! ఆయన పేరు సమాధాన అధిపతి గుర్తించబడనప్పటికి లేక స్వీకరించబడనప్పటికి సమాధానము అనునది మన జీవితములో ఎంతో ప్రాముఖ్యమైనది. సమాధానము లేకుండ, ఏది జ్ఞానముగా అనిపించదు. మనము పెద్ద ఇంటిని, ఖరీదైన కారు, ఎంతో ఎక్కువగా సంపాదించు ఉద్యోగము, జీవితభాగస్వామి నుండి బహుమతి, ధనవంతుడైన యజమానుడు, తలాంతు కలిగిన పిల్లలు అను మొదలగువాటిని మనము కలిగియున్నప్పటికి, మనము సమాధానమును కలిగియుండకపోయినట్లయితే, మనము కలిగియున్న వాటి ద్వారా ఎటువంటి ప్రయోజనము లేదు.

నేను ఒకసారి ఒక యౌవనుడిని కలిశాను అతను నాతో ఈ విధముగా చెప్పటము వలన నా మనసును గాయపరచాడు-నేను చిన్న ఇంటిలో సంతోషముగా నివసించుటకంటే పెద్ద ఇంటిలో ఏడ్చుకుంటు నివసించుటకు ఇష్టపడుదును. నిజముగా నా మనస్సు అతనినిచూచి జాలిపడినది ఇది మనము నివసించు సమాజము, ప్రజలను ఆకర్షించుటకు మనము నివసించుచున్నాము.

సఫలతను మరియు శక్తిని మన బాహ్యపరమైన సంపద ద్వార ఇతరులు మనలను చూడాలని మనము కోరుకుంటున్నాము. అయితే మన అంతరంగ సంపద ఏమిటి - సమాధానము?

యేసు సెలవిచ్చునదేమనగా- నేను మీకనుగ్రహించు సమాధానము అన్ని పరిస్థితులకు సరిపోయేది, మీరు 10 డిజిట్ బ్యాంక్ నిల్వను లేక సింగిల్ డిజిట్ నిల్వను కలిగియున్నప్పటికి, మీరు కుటుంబమును కలిగియున్న లేక ఒంటరిగా ఉన్న, మీరు ఆరోగ్యముగా ఉన్న లేక మీ సంపదను వైద్యులు మరియు మందులకు ఖర్చు పెట్టుచున్న, మీరు పురుషులైన మరియు స్త్రీలైనా, యౌవనులైనా లేక వృద్ధులైనా, దాన్ని పట్టించుకోవక్కర్లేదు. యేసు సెలవిచ్చునదేమనగా- ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును (మత్తయి 11 : 28) నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను, లోకమిచ్చునట్టుగా నేను మీకనుగ్రహించుటలేదు (యోహాను 14 : 27). దేవుడు మనకు ఇచ్చు సమాధానము మన గ్రహింపునకు మరియు తలంపునకు మించినది. గర్జించు సింహములమధ్య దానియేలు ఈ సమాధానమును కలిగియుండెను, ఇదే సమాధానమునే మండుచున్న అగ్ని గుండములో హెబ్రీ సహోదరులు అనుభవించారు.

యేసు ఇచ్చు సమాధానమునకు పరిమితి లేదు. తుపాను మధ్యలో కూడ, మీరు ఆయన సమాధానమును అనుభవించగలరు ఏలయనగా ఆయన ప్రతి పరిస్థితిని అదుపులో ఉంచుకొన్నవాడు. దేవునికి తెలియకుండ, మనలను ఏదియు తాకదు. ఇటువంటి నిశ్చయతను మనము కలిగియుండాలి. మనము క్రిందికి పడిపోయేటట్లుగా ఆయన ఎప్పుడు అనుమతించడు.

ప్రియమైన స్నేహితులారా, మీరు మోడుబారిన జీవితము ద్వారా వెళ్లుచు ఉండవచ్చును, ప్రస్తుతము టోర్నడోవంటి పరిస్థితిని మీరు అనుభవించుచు ఉండవచ్చును, అయితే నేను మీతో చెప్పనిమ్ము, నేను అటువంటి పరిస్థితులలో ఒకసారికాదు, రెండు సార్లు కాదు, అయితే అనేకసార్లు ఉన్నాను అన్ని పరిస్థితులలో నేను చూచినదేమనగా యేసు నిన్న నేడు మరియు రేపు నిరంతరము ఒకేరీతిగా ఉన్నాడు.

ఆయన నన్ను ఎల్లప్పుడు తన సమాధానముతో నన్ను నింపుచున్నాడు. నేడు, మీ పరిస్థితి ఏ విధముగా ఉన్నప్పటికి అనగా మీరు గుంతలో కూర్చున్నప్పటికి లేక గొల్యాతువంటి పరిస్థితిని ఎదుర్కొనుచు ఉన్నప్పటికి సమాధానమును మీకు అనుగ్రహించుమని దేవుని అడుగుము, అప్పుడు యేసు మీకు సమాధానమును అనుగ్రహించును ఏలయనగా ఆయన సమాధాన అధిపతి.

మొదటి క్రిస్టమస్ నిజముగా గొప్ప మరియు సమాధానముతో కూడుకొనిన ఉత్సవము కాదని మీకు తెలుసా? దీనికి వ్యతిరేకముగా, కొంతమంది ప్రజలు యేసు జననమును గురించి విని భయమునకు గురియయ్యారు.

తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।
माध्यमः हिन्दी
सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA
सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 54 वर्षों से सेवारत वरिष्ठ पासवान
Certificate in Ministry
Diploma in Theology
योग्यता 10 वी या अधिक
जल्दी करें!
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
✶ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ✶

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## డిశంబర్ 19 2023 నుండి జనవరి 18 2024 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## స్తుతించుట కొరకు విషయాలు

**డిశంబర్ 19.** మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల, వేదాంత కరస్పాండెన్స్ కోర్సు, ఇవన్నియు తక్కువ అదృష్టము కలిగినవారికి సేవచేయును.

**డిశంబర్ 20.** మా అనువాదకులు, ఉపసంపాదకులు, కో-ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములను ఆశీర్వదించినందుకు.

**డిశంబర్ 21.** మిషన్ పనివారి యొక్క గొప్ప సమర్పణను బట్టి

**డిశంబర్ 22.** సమర్పణ కలిగిన మా పనివారి కుటుంబములమీద ఆశీర్వాదములు కుమ్మరింపబడినందున

**డిశంబర్ 23.** మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడుచున్నందుకు

**డిశంబర్ 24.** మా నెహెమ్యా బైబిల్ కళాశాలయందు రెండవ టర్మ్‌ను విజయవంతముగా పూర్తిచేసుకోవడానికి ఆశీర్వదించినందుకు

**డిశంబర్ 25.** ఈ సంవత్సరమంతయు అన్ని క్రైస్తవ ఉత్సవములను ఆశీర్వదించినందుకు

**డిశంబర్ 26.** 16 భాషలలో మా ప్రచురణలన్నిటికి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను పొందుకొనుటకు ఆశీర్వదించినందుకు

**డిశంబర్ 27.** మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాసభాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు అదే విధముగా వారి కుటుంబముల పట్ల దేవుని కృప ఉన్నందుకై

**డిశంబర్ 28.** మా ముద్రణాయంత్రములో 16 భాషలలోని మా మాసపత్రికను ముద్రించి ప్రచురించుటకును మరియు మిషన్ ఫీల్డులకు వాటిని పంచుటలో మమ్ములను బలపరచినందుకు

**డిశంబర్ 29.** మా నెహెమ్యా బైబిల్ కళాశాలల కార్యక్రమములన్నియు సంవత్సరమంతయు చాలా చక్కగా జరిగినందుకు.

**డిశంబర్ 30.** మా బైబిల్ కోర్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల అభివృద్ధిని బట్టి

**డిశంబర్ 31.** 2023వ సంవత్సరములో మా అక్కఱలన్నియు ఆశ్చర్యరీతిలో తీర్చినందుకు

**జనవరి 01.** చదువరులందరికి మరియు ప్రపంచములోని ప్రజలందరికి 2024వ సంవత్సరమంతయు సమాధానము కలిగి-యుండాలని కోరుకొనుటను బట్టి

**జనవరి 02.** 2024వ సంవత్సరము కొరకు సంఘములన్నిటికి మరియు విశ్వాసులందరికి మంచి వాగ్దానములను అనుగ్రహించుటను బట్టి

**జనవరి 03.** 2024 సంవత్సర కాలమున అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘములను ఆశీర్వదించినందుకు.

## ప్రార్థించుటకొరకు విషయాలు

**జనవరి 04.** యౌవనుల మధ్య హింస మరియు నరహత్య అను ఆలోచనలు నిర్మూలించబడునట్లు మరియు వారు పరిశుద్ధాత్మతో నింపబడునట్లు

**జనవరి 05.** అన్ని కుటుంబములలో సమాధానము నిలిచియుండునట్లు

**జనవరి 06.** లోక నాయకులు దైవ జ్ఞానముతో నింపబడునట్లు మరియు ప్రజల క్షేమము విషయమై పనిచేయునట్లు

**జనవరి 07.** ప్రపంచములోని ప్రజలందరికి ఆదాయము అభివృద్ధి చెందుటకు

**జనవరి 08.** ప్రపంచములోని అన్ని క్రైస్తవ విద్యా సంస్థలు మంచి పేరును నిలిపి ఉంచుకొనుటకు

**జనవరి 09.** క్రైస్తవులు దేవుని వాక్యాన్ని అనుసరించి క్రీస్తును పోలిన గుణమును ప్రదర్శించుటకొరకు

**జనవరి 10.** దేశాలమధ్య సమాధానము మరియు ఆర్థిక అభివృద్ధికొరకు

**జనవరి 11.** 2024వ సంవత్సరములో దేవుని బలమైన హస్తము క్రింద పాస్టర్ శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులు ఉండుట కొరకు

**జనవరి 12.** సంఘములోని అన్ని చెడు శక్తులకు వ్యతిరేకముగా దైవిక కాపుదల కొరకు

**జనవరి 13.** అన్ని సంఘములు మరియు క్రైస్తవ సంస్థలు ప్రభుత్వముతో చట్టపరముగా రిజిస్టర్ చేసుకొనుట కొరకు

**జనవరి 14.** మా సంస్థకొరకు సరియైన ఉద్యోగులను కనుగొనుటకొరకు

**జనవరి 15.** మా పరిచర్య భాగస్వాముల మరియు రాష్ట్ర కో-ఆర్డినేటర్లు మరియు వారి కార్యక్రమముల సఫలత కొరకు

**జనవరి 16.** మా సీనియర్ పాస్టర్ యొక్క జీవితచరిత్ర వ్రాయుట పూర్తి అగుటలో సఫలత కొరకు

**జనవరి 17.** మా పరిచర్య విస్తరణ మరియు సువార్త ప్రపంచమంతట వ్యాపించుట కొరకు

**జనవరి 18.** ఈ నెలలో మా అక్కఱలను దేవుడు తీర్చుటకొరకు

4వ పేజి తరువాయి భాగము...

వారు భయపడి తొందరకు గురియయ్యారు. ఏది ఏమైనా, వారు భయపడినప్పటికి నమ్మదగినవారు సువార్తను విని విశ్వసించారు, సంతోషించుటకు ప్రారంభించారు. కాపరులకు దేవదూత ప్రత్యక్షమై, ఈ విధముగా చెప్పినది, .....భయపడకుడి, ఇదిగో ప్రజలందరికి కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను- లూకా 2 : 10. వారు సాధారణ విశ్వాసముతో కూడిన సాధారణ ప్రజలు.

అయినను మరొక ప్రాముఖ్యమైన విషయము మన సమాధానమును ఆటంకపరుస్తుంది. ద్వేషము మరియు క్షమించని మనస్సు. ఇది నాకు పద్యమును జ్ఞాపకమునకు తీసుకొనివస్తుంది:

విషపు చెట్టు- విలియమ్ బ్లేక్ చేత.

నేను నా స్నేహితునితో కోపముగా ఉన్నాను,
నేను నా ఉగ్రతను గురించి చెప్పాను, నా ఉగ్రత
ముగించబడినది.
నేను నా శత్రువుతో కోపపడ్డాను.
నేను దానిని గురించి చెప్పలేదు, నా ఉగ్రత పెరిగినది.

మరియు నేను దానికి భయాలతో నీటిని పోశాను,
రాత్రింబగళ్లు నా కన్నీళ్లతో.
మరియు నేను చిరునవ్వుతో ఎండబెట్టాను,
మరియు మృధువైన మోసముతో కూడిన తంత్రములు.

మరియు అది రాత్రి మరియు పగలు పెరిగినది
అది ఆపిల్ ప్రకాశమును పొందుకొనెంతవరకు
మరియు నా శత్రువు అది ప్రకాశించుట చూచెను
అది నాదని అతడు ఎరిగాడు.

మరియు నా తోటలోకి దొంగిలించబడింది
స్థంభమును రాత్రి కప్పివేసినప్పుడు,
ఉదయమున సంతోషముతో నేను దానిని చూశాను,
చెట్టు క్రింద నా శత్రువు చేతులు చాచియుండెను.

ఇది అన్ని సమయాలలో నాకు ఇష్టమైన పద్యముగా ఉండెను.

క్షమించి ముందుకు వెళ్లుదము. అప్పుడే మనము సమాధానమును కనుగొందుము. మనము మన హృదయాలలో క్షమించలేని ఆలోచనను కలిగియున్న-ట్లయితే, సమాధానము మనల నుండి దూరము అవుతుంది. అవును, ప్రజలు మనపట్ల తప్పు చేసియుండవచ్చును, లోతైన మచ్చలను కలుగజేసి-యుండవచ్చును, బాధను తెప్పించియుండవచ్చును, లేక మన వెనుక మనలను పొడిచి ఉండవచ్చును. దేవుడు దానితో వ్యవహరించుటకు మనము అవకాశము ఇద్దాము.

ఒకవేళ మీరు ఇంకను మీ జీవితములో ఇంకను ఎవరో ఒకరిని క్షమించవలసియున్నదేమో, ఇదే సమయము. సమాధానము కలిగియుండుటకు వర్త-మానము పంపుము లేక ఫోన్‌కాల్‌ను చేయుము. ఆ విధముగా చేయుటకు దేవుడు మీకు సమాధానమును అనుగ్రహించునుగాక.

## 3. ఆయన సన్నిధి యొక్క బహుమతి!

దేవునినుండి మూడవ బహుమతి ఏమనగా ఆయన సన్నిధి. వావ్! ఎంతటి అశ్చర్యకరమైన బహుమతి! ఆయన పేరు ఇమ్మానుయేలు అనగా అర్థము దేవుడు మనకు తోడు. ఆయన మనలను ఎన్నడు విడువడు ఎడబాయడు అని వాగ్దానము చేశాడు. ఆయన



*In His presence, there is fullness of joy!*

సన్నిధిలో సంపూర్ణ సంతోషము కలదు (కీర్తనలు 16 : 11). రాజైన దావీదు సమస్తమును జీవితములో కలిగి-యుండెను- ధనము, కీర్తి, సంపద, శక్తి, విజయము అయినప్పటికి తాను కలిగియున్న వాటన్నిటికి మించి అతడు ఒకటి కోరుకొన్నాడు అదేమనగా తన రాజభవనములో ఉండుట కంటే దేవుని సన్నిధిలో ఉండుటకు. దావీదు పాపము చేసినప్పుడు, అతడు తన కీర్తిని గురించి పట్టించుకోలేదు, అయితే పరిశుద్ధాత్మని సన్నిధి విషయమై ఎంతగానో ఆలోచించాడు. దావీదు ఈ విధముగా చెప్పాడు-నీ సన్నిధిలో నుండి నన్ను త్రోసివేయకుము నీ పరిశుద్ధాత్మను నా యొద్దనుండి తీసివేయకుము (కీర్తనలు 51 : 11).

యేసు తండ్రియొద్దకు వెళ్లుచున్నప్పుడు, ఆయన సెలవిచ్చినదేమనగా- నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును (యోహాను 14 : 16) నేడు మనలను మనము ఈ ప్రశ్న వేసుకుందాము, మనము దేవుని సన్నిధి యొక్క బహుమతిని మన జీవితములలో, మన కుటుంబములలో, మన ఇళ్లలో మరియు భార్య భర్తలుగా మన సంబంధములతో కలిగియున్నామా? మనము దేవుని సన్నిధికి ప్రాధాన్యతను ఇస్తున్నామా లేక ఈ లోకపు సన్నిధికి ప్రాధాన్యతను ఇస్తున్నామా? మనలను మనమే ఈ క్రిస్టమస్ కాలములో అడుగవలసిన ప్రశ్న ఇది.

తరువాయి భాగము 8వ పేజిలో

నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

మీడియమ్: తమిళ్

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 54 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

Certificate in Ministry
Diploma in Theology

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

| | | |
|---|---|---|
| 1. ప్రార్థన కార్యక్రమము | - | 24 గంటలు |
| 2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది |
| 3. ప్రతిధ్వనించు పిలుపు | - | మాస పత్రికలు |
| ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్ | | |
| 4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్) | | |
| 5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు మరియు తమిళము |
| 6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్) | | |
| 7. శిక్షణ కార్యక్రమములు | | |
| 8. క్రూసేడులు | | |
| 9.సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట | | |
| 10. సువార్త ముద్రణా యంత్రము | - | ప్రచురణలు |
| 11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల | - | గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల |
| 12. సండేస్కూల్స్ | : | ఆదివారము ఉదయము 8:30 మరియు సాయంకాలము 4 గంటలకు |
| 13. తమిళ కార్యక్రమములు | : | ఆదివారము ఉదయము 8 మరియు 10 గంటలకు |
| 14. హిందీ కార్యక్రమములు | : | ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 15. తెలుగు కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 5 గంటలకు |
| 16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 6 గంటలకు |
| 17. స్త్రీల ప్రార్థన | : | బుధవారము సాయంకాలము 5:30 గంటలకు |
| 18. పురుషుల ప్రార్థన | : | శుక్రవారము సాయంకాలము 7 గంటలకు |
| 19. శిష్యత్వపు సమావేశము | : | శనివారము సాయంకాలము 6 గంటలకు |
| 20. గృహ కూడికలు | : | మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం. |
| 21. ప్రత్యేక ప్రభువు బల్ల | : | ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం. |
| 22. పరిచారకుల పున:సమీక్ష సమావేశము | : | మొదటి శనివారము సాయంకాలము 5:30 గంటలకు |
| 23. తలిదండ్రుల ప్రార్థన | : | మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 24. రాత్రి పార్థన | : | రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు |
| 25. ఉపవాస ప్రార్థన | : | మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు |
| 26. ప్రభువు బల్ల | : | రెండవ ఆదివారపు కార్యక్రమములు |
| 27. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన | : | ప్రతిరోజు రాత్రి 10 గంటలకు |
| 28. ఉద్యోగస్థుల ధ్యానము | : | ప్రతిరోజు ఉదయము 9 గంటలకు |
| 29. కార్యాలయము | : | ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప) |

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## ప్రభువు మన మొఱ్ఱ విని విడిపించును!

నీతిమంతులు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించును వారి శ్రమలన్నిటిలోనుండి వారిని విడిపించును. కీర్తన 34 : 17


THE LORD HEARS AND DELIVERS!

పరిచారకునిగా నా తొలి దినాలలో, నా ఆర్థిక పరిస్థితి చాలా దీనముగా ఉన్న కారణముచేత నేను సాదారణమైన జీవితము జీవించవలసియుండెను. ఒక రోజు ఉదయమున, కీర్తిశేషులైన పాస్టర్. జి. సుందరమ్‌గారు సంఘములో ఈ విధముగా ప్రకటించాడు-వచ్చే ఆదివారము చెన్నైలోని పెరియార్ థిడాల్ హాల్‌నందు ఒక ప్రత్యేక-మైన మీటింగ్ నిర్వహించబడినది. ఆ సమయములో, షూ స్టాండ్ యొక్క సంరక్షక నౌక పరిచర్యకు బాధ్యుడిగా ఉంటిని. కాబట్టి, నేను నాకు కలిగియున్న ఉత్తమ దుస్తులను శుభ్రపరచుకొని ఆదివారము వాటిని ధరించుటకు వాటిని సిద్ధముగా ఉంచుకొన్నాను.

గత శుక్రవారమున, ఒక యౌవనుడు నన్ను దర్శించి నా స్నేహితులలో ఒక స్నేహితుడి యొక్క సహోదరుడిగా తనను తాను పరిచయము చేసుకున్నాడు. అతడు రెండు రోజులు తాను ఉండుటకు వసతి కల్పించమని కోరుకున్నాడు, నేను సంతోషముతో అతడు ఉండుటకు అంగీకరించాను. నా పాత స్నేహితుని యొక్క సహోదరునికి నేను సహాయము చేయుటకు సంతోషముగా ఉంటిని.

ఏది ఏమైనా, నేను ఆశ్చర్యపోయే విధముగా, మరుసటి దినమున (శనివారము) నేను ఇంటికి దూరముగా ఉన్న సమయమున, అతడు నా పాత మరియు నూతన వస్త్రములను పోగుచేసుకొని మరియు ఆదివారము కొరకు నేను సిద్ధముగా ఉంచుకొనిన వస్త్రములను కూడ తీసుకొని మరియు ఇతర విలువైన సామాగ్రిని తీసుకొని పారిపోయాడు. నేను నా వస్త్రములన్నిటిని మరియు ప్రాముఖ్యమైన వస్తువులను పోగొట్టుకున్నాను.

నా పరిస్థితిని బట్టి నేను ఎంతగానో బాధపడ్డాను ఏలయనగా ఆదివారము కొరకు నేను ధరించుకొనుటకు కావలసిన వస్త్రములను కొనుగోలు చేయడానికి కావలసిన డబ్బు నా దగ్గర లేకుండెను. నా సీనియర్ పాస్టర్‌గారు వస్త్రముల విషయములో మరియు ప్రత్యక్షత విషయములో చాలా కఠినముగా ఉండేవాడు కాబట్టి అపరిశుద్ధమైన వస్త్రములతో నా భాద్యతను నెరవేర్చుటకు షూ స్టాండ్ పరిచర్య చేయుటకు అంగీకారము లేదు. నేను ఎంతగానో నిరాశపడి ప్రభువువైపునకు తిరిగాను, నూతన వస్త్రములను కొనుగోలు చేయుటకు దేవుడు నాపట్ల కనికరించి ఆర్థికముగా సహకరించునేమోయని తలంచాను. నా విశ్వాసము కదలించ-బడినప్పటికి, శనివారము మధ్యాహ్న-



ము ఆ కష్ట పరిస్థితిలో ఒక ఆశ్చర్యకార్యము కోసము దేవునియందు విశ్వాసము ఉంచుట తప్ప మరొక మార్గము నాకు కనిపించలేదు.

అకస్మాత్తుగా, నా ఇంటి బయటనుండి ఎవరో ఒకరు నన్ను పిలిచారు. నేను బయటకు వెళ్లి అతనిని లోనికి ఆహ్వానించాను. అతడు తెల్లని వస్త్రములతో నిండిని సంచిని మోసికొనిపోవుచుండెను. అతడు వాటిని నాకు అప్పగించి, ప్రియమైన సహోదర శ్యామ్, ఆరు నెలల క్రితము, విదేశమునుండి నా బంధువులలో ఒకరు తెల్లని ప్యాంట్లు మరియు చొక్కాలను తీసుకొనివచ్చారు. అవి నా దేహమునకు సరిపోని కారణమున, ఇవి నీకు సరిగ్గా సరిపోతాయని వీటిని నీకు ఇచ్చుటకు నీ గురించి ఆలోచించుచుంటిని. నేను దానిని చూచి ఎంతగానో కృతజ్ఞత మరియు సంతోషముతో నిండిపోయాను ఏలయనగా ఆ వస్త్రములన్నియు అతి ఖరీదైన విదేశి సామాగ్రితో తయారుచేయబడి మరియు నాకు సరిపోయే విధముగా కుట్టబడియున్నాయి.

మరుసటి దినము, నేను జతను ధరించుకొని సంఘముగా కూడుకోవడానికి వెళ్లాను. పాస్టర్. జి. సుందరమ్ అనగా మా ప్రధాన కాపరిగారు నన్ను క్రిందికి పైకి చూచి నాతో - సహోదర శ్యామ్, నీవు ఈ రోజు తప్పుపట్టలేనంతగా వస్త్రములను ధరించావు! అని చెప్పాడు. ఏమి సంభవించినదో మరియు దేవుడు ఏ విధముగా ఆశీర్వదించాడో నేను పాస్టర్ గారికి క్లుప్తముగా వివరించాను. ఆయన కూడ సంతోషించి తన వాడుక చొప్పున నవ్వుచు నా భుజములను తట్టాడు. దేవునికి మహిమ కలుగునుగాక.

కీర్తన 34 : 19వ వచన ప్రకారము, నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును.

*******

6వ పేజి తరువాయి భాగము

## 4. దేవుని శక్తియొక్క బహుమతి!

యువరాజు యొక్క మరొక అసాధారణ-మైన బహుమతి ఏమనగా మన జీవితములలో ఆయన యొక్క అపరిమితమైన శక్తి. యేసు జననము అనునది ఆదికాండము 3 : 15వ వచనములో చేయబడిన వాగ్దాన నెరవేర్పు, ఇది రక్షకుని గురించి మొదట చేయబడిన వాగ్దానము. వచనము ఈ విధముగా సెలవిచ్చు-చున్నది-మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును, నీవు దానిని మడిమె మీద కొట్టుదువు. ఆదికాండము 3 : 15

ఈ వచనము సాతాను మరియు మానవజాతికి మధ్య నిరంతర శత్రుత్వమును స్థిరపరు-స్తుంది. ఏది ఏమైనా, యేసు జననము సాతాను కలిగియున్న ప్రతి శక్తిని విరుగగొట్టెను.

దేవుని ప్రణాళికను పాడుచేయు ప్రయత్నములో సాతాను, యేసు జనన సమయములో 2 సంవత్సరములలోపు ఉన్న పిల్లలను చంపుట ద్వార పరలోకపు ఉద్దేశమును నాశనము చేయుటకు ప్రయత్నించెను. అయినప్పటికి, సాతాను ప్రణాళిక నిష్ఫలమైనది మరియు దేవుని ప్రణాళిక నాశనము కాదు గనుక అది నెరవేర్చబడినది. ప్రియమైన పిల్లలారా, దేవుడు మీ కొరకు మరియు నా కొరకు కలిగియున్న ప్రణాళికను ఎవరు నాశనము చేయలేరు. ప్రస్తుతము మీ పరిస్థితులు మీకు ఇబ్బందిగా కనిపించవచ్చును అయినను అత్యున్నతమైన సింహాసనమందు ప్రభువు ఆసీనుడైయుండుటను యెషయా చూచాడని జ్ఞాపకము తెచ్చుకొనుము (యెషయా 6 : 1). మన ప్రభువు ఏలును! తుది సంపూర్ణ అధికారము దేవుడు తన స్వాధీనములో ఉంచుకొనియున్నాడు. దేవుడు మన అడుగులను నడిపించును మరియు సముద్రపు అలలకు పరిమితులను ఏర్పాటుచేశాడు, అవి ఎంతమాత్రము వాటికి నియమించిన సరిహద్దులను దాటకుండ వాటికి ఆజ్ఞాపించాడు. దేవుడు ప్రకటించునదేమనగా, నా ఉద్దేశము నిలుచును! మన దేవుడు బలవంతుడు మరియు శక్తిలో భయంకరుడు!

విజేతలుగా మనము ఉండాలని దేవుడు కోరుకొనుచున్నాడు మరియు మనము మన పరిస్థితులను, ఓటములను, విఫలతలను, పాపములను, శాపములను మరియు వీటన్నిటికి మించి సాతానును జయించాలని ఆయన కోరుకొనుచున్నాడు. విడిచిపెట్టవద్దు! మనము జయశాలుల కంటే శక్తిగలవారని క్రిస్టమస్ మనకు జ్ఞాపకము చేస్తుంది. ఎలీసబెతు శాపమును జయించినది, మరియు సమాజ కళంకమును జయించినది మరియు మానవజాతి పాపము మరియు సాతానును జయించినది.

దేనికొరకు మీరు ఎదురుచూచుచున్నారు? మనము జయశాలులకన్న ప్రాముఖ్యమైనవారమని జ్ఞాపకము చేసుకొనుము!

## 5. క్షమాపణ అను బహుమతి!



*Forgiveness of Jesus Christ*

తుదకు, దేవుడు లోకమును సృష్టించినప్పుడు, అయన సమస్తము చక్కగా ఉన్నట్లు, అందముగా ఉన్నట్లు మరియు సంపూర్ణముగా ఉన్నట్లు చూశాడు. ఏది ఏమైనా, అవిధేయత ద్వార పాపము ప్రవేశించటముతో, ప్రతిది మారిపోయినది.

అది పాపమును తీసుకొనివచ్చినది, మానవజాతి అప్పటినుండి పాపమును మరియు దాని ఫలితములను జయించుటకు పోరాడుచు ఉన్నది. ప్రతి మతము ఇటువంటి ఆలోచన కలిగియున్నది. బైబిల్ సెలవిచ్చునదేమనగా........ పాపము వలన జీతము మరణము.... రోమా 6 : 23. ఇతర మాటలలో, మన పాపపు క్రియలకు ఫలితము కేవలము శారీరక మరణమే కాదు అయితే ఆత్మ సంబంధమైన మరణమై ఉంటున్నది. పాపము మనలను దేవునికి దూరము చేసినది మరియు గొప్ప అగాధమును సృష్టించినది. ఏది ఏమైనా, యేసుక్రీస్తు జననము ఈ ఎడబాటునకు ముగింపును తీసుకొనివచ్చినది. యేసు ఈ లోకములోనికి వచ్చినప్పుడు, మన పాపముల విషయమై చనిపోయి మనకు బదులుగా తాను శిక్షను అనుభవించాడు. సిలువలో మరణించడము చేత, యేసు మనకు కృప అను ప్రత్యేకమైన బహుమతిని అనుగ్రహించాడు. క్రిస్టమస్ అనునది స్వచ్ఛమైన, స్వార్థములేని దేవుని ప్రేమ కృప రూపములో మనకు వచ్చు సమయము. అదనముగా, యేసు నిరంతరము మన కొరకు విజ్ఞాపన చేయుచున్నాడు. రోమా 8:34. కృప కప్పలేనటువంటి గొప్ప పాపము ఏదియు లేదు మరియు కృప చేయలేని పాపము చాలా చిన్నది కాదు అని జ్ఞాపకము చేసుకొనుట చాలా ప్రాముఖ్యము.

ప్రియమైన స్నేహితులారా, ఈ లోకపు ఒత్తిడులు, మన అనుదిన జీవితపు అక్కఱలు, మనము ఎదుర్కొను సమస్యలు మనలను దేవుని నుండి దూరము నడిపిస్తాయి. మీరు ప్రభువునుండి దూరముగా వెళ్లిపోయారని మీకుగా మీరు భావించుచున్నట్లయితే, మీరు మరల ఆయన దగ్గరకు తిరిగి వచ్చు సమయము ఇది.

యేసు మనలను ప్రేమించుచున్నాడు మరియు మనలను క్షమించుటకు కోరుకొనుచున్నాడు. మనము ఆయనతో వ్యక్తిగత సంబంధమును కలిగియుండాలని ఆయన కోరుకొనుచున్నాడు.

ప్రియమైన స్నేహితులారా, ఈ క్రిస్టమస్ మీకు అర్థవంతమైనదిగా ఉండాలనేది నా ప్రార్థన. యువరాజు యొక్క ఈ 5 బహుమతులను మీరు ఆనందించుదురుగాక. సమయముతో సంబంధములేకుండ దేవుడు వాగ్దానమును నెరవేర్చువాడు అను విషయమును మీరు ఎల్లప్పుడు జ్ఞాపకము ఉంచుకోవాలని నేను ప్రార్థించుచున్నాను. ఆయన తుపాను వంటి పరిస్థితుల మధ్యలో సమాధానమును ఇచ్చువాడు. ఆయన సన్నిధిని మనము చూడకపోయినప్పటికి లేక అనుభవించకపోయినప్పటికి అది మనతో ఎల్లప్పుడు మనతోనే ఉంటుంది. మన తుది శ్వాస వరకు ఆయన మనతో ఉండును. ఆయన శక్తివంతుడైన దేవుడు, కాబట్టి మనము భయపడవలసిన అవసరము లేదు. ఆయన మనలను జయశాలులను చేయడము మాత్రమే కాదు అంతకంటే ఎక్కువగా చేయువాడైయున్నాడు. తుదకు, ఆయన తన చేతులతో నిన్ను కౌగలించుకొనుటకు ఎదురుచూచుచున్నాడు మరియు మీరు ఉన్న పరిస్థితిలోనే ఆయన మిమ్మును అంగీకరించువాడైయున్నాడు.

యువరాజు యొక్క ఈ 5 బహుమతులను మీరు అంగీకరించినట్లయితే, మీరు క్రిస్టమస్ యొక్క నిజ అర్థమును అనుభవించగలరు!

సంతోషకరమైన, ఆశీర్వాదముతో కూడిన, ఆనందకరమైన మరియు అర్థవంతమైన క్రిస్టమస్‌ను మీరు ఆచరించాలని మేము కోరుకొనుచున్నాము!

*******


## కావలయును

ప్రతిధ్వనించుపిలుపుయొక్క నెహెమ్యా బైబిల్ కళాశాల (చెన్నై) కొరకు

(ఎ టి ఎ అభ్యర్థి)

1. డీన్ ( రెసిడెన్షియల్):
   యమ్.డివ్ లేక యమ్. టి. హెచ్ డిగ్రీ మరియు అనుభవము కలిగిన హిందీ వేదాంతి.
2. వైస్ ప్రిన్సిపాల్:
   ఇంగ్లీషు లేక తమిళ్ లేక హిందీ భాషలలో యమ్.డివ్ లేక యమ్. టి. హెచ్ డిగ్రీ మరియు అనుభవము కలిగిన వేదాంతి.
3. కో- ఆర్డినేటర్ :
   ఇంగ్లీషు, తమిళ్ మరియు హిందీ భాషలలో కంప్యూటర్ మరియు టైపింగ్ జ్ఞానము కలిగినవారు

ఈ క్రింది వాటికి అర్హత కలిగిన అభ్యర్థులు బయోడేటాను పంపివచ్చును:

E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98410 71858

## గ్రంథాలయ పుస్తకములు కావలయును

మేము తమిళము, ఆంగ్ల మరియు హిందీ పుస్తకములను సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలలో ఉన్న గ్రంథాలయములు కొరకు అక్కఱ కలిగియున్నాము. మీయొద్ద పాత లేక నూతన పుస్తకములు సరియైన స్థితిలో ఉన్నట్లయితే మరియు మీరు మాకు ఇచ్చుటకు ఇష్టముగా ఉన్నట్లయితే, దయచేసి మమ్ములను సంప్రదించుము.

- పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
సంపాదకుడు
+ 91- 98412 71858

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## అత్యవసరము

మా నెహెమ్యా బైబిల్ కళాశాలలకొరకు మేము దాదాపు 1,000 హిందీ క్రైస్తవ పుస్తకములను అక్కఱ కలిగియున్నాము. వేదాంతపరమైన హిందీ పుస్తకములను సంపాదించుకొను మార్గము ఏదైనా ఉన్నట్లయితే దయచేసి మాకు తెలియజేయుము.

- పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
సంపాదకుడు
+ 91- 98412 71858

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### 2. Bank : ICICI Bank

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-   జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th DECEMBER, 2023
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**